సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్ఎస్ మార్గ్ .బి ., ముంబాయి-400001
ఫోన్ :91 22 2266 0502/ ఫ్యాక్స్ :91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేదీ: 30/07/2020**

**మరాఠా సహకారీ బ్యాంక్ లి., ముంబై, మహారాష్ట్ర - బ్యాంకింగ్ నియంత్రణ చట్టం,1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించే మేరకు), సెక్షన్ 35 A (సెక్షన్ 56 తో కలిపి) క్రింద నిర్దేశాలు - గడువు పొడిగింపు**

ఆగస్ట్ 31, 2016 తేదీ జారీచేసిన DCBS.CO.BSD-1/D-4/12.22.141/2016-17 ఆదేశాలద్వారా, **మరాఠా సహకారీ బ్యాంక్ లి., ముంబై, మహారాష్ట్ర**, ఆగస్ట్ 31, 2016 పని ముగింపు వేళల నుండి, ఆరు నెలల పాటు నిర్దేశాల పరిధిలోకి తేబడినది. ఆ నిర్దేశాల గడువు, తదుపరి అదేశాల ద్వారా ఎప్పటికప్పుడు పొడిగించడం జరిగింది. మార్చి 18, 2020 తేదీన జారీ చేసిన చివరి ఆదేశం DOR.CO.AID.No.D-62/12.22.140/2019-20 ద్వారా, జులై 31, 2020 వరకు సమీక్షకులోబడి, గడువు పొడిగించబడింది.

2. రిజర్వ్ బ్యాంక్, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించే మేరకు), సబ్-సెక్షన్ (1), సెక్షన్ 35 A (సెక్షన్ 56తో సహా), ద్వారా తమకు దఖలు పరచబడ్డ అధికారాలు వినియోగించి, పైన పేర్కొన్న బ్యాంకుకు

ఆగస్ట్ 31, 2016 తేదీ DCBS.CO.BSD-1/D-4/12.22.141/2016-17 ద్వారా జారీ చేయబడి, ఆ తరువాత ఎప్పటికప్పుడు పొడిగించబడుతూ, చివరిసారి జులై 31, 2020 వరకు పొడిగించబడ్డ నిర్దేశాలు, మరొక ఐదు నెలలు (అనగా ఆగస్ట్ 01, 2020 నుండి డిసెంబర్ 31, 2020 వరకు) బ్యాంకుకు వర్తిస్తాయని, DOR.CO.AID.No.D-7/12.22.140/2020-21, జులై 27, 2020 ద్వారా అదేశించడం జరిగిందని, ప్రజలకు తెలియజేయడమైనది. ఈ ఆదేశాలు తిరిగి సమీక్షించ వచ్చు.

3. పైన తెలిపిన నిర్దేశాలలోని ఇతర నియమ నిబంధనలలో ఎట్టి మార్పూ లేదు.

4. కాలపరిమితి పెంచుతూ, జులై 27,2020 తేదీన జారీచేసిన ఆదేశాల ప్రతి, **మరాఠా సహకారి బ్యాంక్ లి., ముంబై, మహారాష్ట్ర** ఆవరణలో, ప్రజల సమాచారార్థం, ప్రదర్శించబడినది.

5. పైన తెలిపిన కాలపరిమితి పొడిగింపు మరియు / లేక మార్పులు చేసినంతమాత్రాన, బ్యాంకుయొక్క ఆర్థిక పరిస్థితి బాగా మెరుగుపడిందని రిజర్వ్ బ్యాంక్ సంతృప్తి చెందినట్లుగా, ఏ మాత్రమూ భావించరాదు.

**(యోగేశ్ దయాల్)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2020-2021/115**